## భార్య పై గొడ్డలితో దాడి చేసిన భర్తపై కేసు

కోటపల్లి, ఏప్రిల్ 16 : కోటపల్లి మండలం బొప్పారంలో భార్యపై గొడ్డలితో దాడి చేసిన భర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. బానోత్ పున్నం భార్య లక్ష్మి పై గొడ్డలితో దాడి చేశాడు. తీవ్ర గాయాలు కాగా 108లో చెన్నూర్ ప్రభుత్వ దవాఖాన తరలించారు. బాధితురాలి కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోర్టుకు గైర్హాజరైన యువకుడికి జైలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 16 : కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న పట్టణంలోని కాంట్రాక్టర్ బస్తీకి చెందిన నలిగంటి సుధాకర్‌పై బుధవారం అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపారు. దయాకర్ అనే యువకుడిపై గతంలో కేసు నమోదైంది. కోర్టుకు హాజరు కాకుండా తిరుగుతుండడతో బుధవారం అరెస్ట్ చేసి బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖేశ్ ఎదుట హాజరు పరిచామని తెలిపారు. అనంతరం ఆసిఫాబాద్ జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

**తాండూర్ మండలంలో మరొకరికి జైలు**

బెల్లంపల్లి(తాండూర్):16 కోర్టుకు హాజరు కాని తాండూర్ మండలం కిష్టంపేటకు చెందిన లింగం రాజును బుధవారం అరెస్ట్ చేసి ఆసిఫాబాద్ జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. రాజుపై కొన్ని కేసులు నమోదయ్యాయి. కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుంటున్నాడు. అరెస్ట్ చేసిన వ్యక్తిని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖేశ్ ఎదుట హాజరు పరిచి జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

## దేశీదారు పట్టివేత

బెల్లంపల్లి, ఏప్రిల్ 16: పట్టణంలోని హన్మాన్‌బస్తీలో దేశీదారు విక్రయిస్తున్న కోట సారమ్మపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు బుధవారం సారమ్మ ఇంట్లో తనిఖీలు చేపట్టగా 90 ఎంఎల్ దేశీదారు 50 బాటిళ్లు లభ్యమైనట్లు పేర్కొన్నారు. వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

## గంజాయి కేసులో ఒకరి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 16: గంజాయి కేసులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల పట్టణ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ బుధవారం తెలిపారు. మంచిర్యాల బాయ్స్ హై స్కూల్ ఏరియాలో గంజాయితో ముగ్గురు ఉన్నట్లు సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా ఇద్దరు పారిపోయారు. హాజీపూర్ సబ్బెపల్లికి చెందిన జీవన్ జాషువా పట్టుబడ్డాడు. 1.8గ్రా. గంజాయిని స్వాధీనం చేసుకొని అతడిని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## పేకాడిన ఐదుగురి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 17: జిల్లా కేంద్రంలో పేకాడుతూ ఐదుగురు పట్టుబడ్డారని ఎస్ఐ ముత్తె ప్రవీణ్ కుమార్ తెలిపారు. హమాలీవాడలోని గట్టం రాజు ఇంట్లో పేకాడుతూ గట్టం రాజుతో పాటు ఇక్బాల్‌అహ్మద్ నగర్‌కు చెందిన దొడ్ల శ్రీనివాస్, రాజీవ్‌నగర్‌కు చెందిన జాబరి శ్యామ్‌రావు, గోపాల్‌వాడకు చెందిన సల్ల సమ్మయ్య, మందమర్రి విద్యానగర్‌కు చెందిన మొటం గంగారాంను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.30వేల నగదు, సెల్‌ఫోన్స్ స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 849 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ...Disputant
AND
DHEEKONDA SAMPATHKUMAR & Others ...Opponents
NOTICE
To,
O-1 DHEEKONDA SAMPATH KUMAR, S/o.Pochamallu, R/o.H.No.1-1/6, Road No.2,Laxminagar Mancherial.
O-4 GUNIGANTI YESU RAJU, S/o.Yesuratnam, R/o. Qr.No.503, 3rd Zone, Near Ramalayam Temple, Mandamarri, Mancherial Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on 30-05-2025 for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 846 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ...Disputant
AND
PAGIDI RAMESH & Others ...Opponents
NOTICE
To,
O-2 MAMIDI SAMBASHIVA RAJU, S/o.Posham, R/o.H.No.20-694/2-9, Laxmiganapathi Nagar, College Road, Garmilla, Mancherial Dist.
O-3 THALLAPELLI RAJASHEKAR, S/o.Mallesh, R/o. H.No.14-141, RK-6 Colony, Hanuman nagar, Srirampur, Mancherial Dist.
O-8 KORIKANTI SRINIVAS, S/o.Lingaiah, R/o. Qr.No.ND-3533, New Nagarjuna Colony, Naspur, Mancherial Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on 30-05-2025 for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

## 'శ్రీహర్ష'లో ఘనంగా వీడ్కోలు సమావేశం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

హాజీపూర్, ఏప్రిల్ 16 : మండలంలోని వేంపల్లి గ్రామ శివారులోని మంచిర్యాల గార్డెన్‌లో శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తృతీయ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల చైర్మన్ పల్లె భూమేశ్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పోటు మనోహర్ రెడ్డి, తనుగుల శ్రావణ్, కళాశాల ప్రిన్సిపాల్ అనితా ఠాకూర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ లావణ్యతో పాటు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి 2148 దరఖాస్తులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 16 : మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు 2148 వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సీ 804, ఎస్టీ 39, బీసీ 984, ఈబీసీ 80, మైనార్టీ 234, క్రిస్టియన్ ఏడు దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 14 వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. కార్పొరేషన్ ప్రకారం ఎంపిక ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

కోటపల్లి, ఏప్రిల్ 16 : గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి షాబొద్దీన్ సూచించారు. కోటపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నీటి సమస్య ఉంటే ముందస్తుగా గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం అందించి పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పనులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవేంద్ర రావ్, ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో లక్ష్మయ్య, ఏవో రత్న సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

జైపూర్, ఏప్రిల్ 16: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని పేర్కొంటూ బుధవారం ఎంపీడీవో సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా సలహాదారు రజినీ, ఎఫ్ఏలు రాము, మల్లేశ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనుల పరిశీలన

మందమర్రి రూరల్, ఏప్రిల్16: మండలంలోని చిర్రాకుంట గ్రామంలో ఉపాధి హామీ పనులను డీఆర్డీవో కిషన్, ఎంపీడీవో రాజేశ్వర్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీశారు. పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రజియా, పంచాయతీ సెక్రటరీ రమేశ్, టీఏ రాయమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సత్యం తదితరులున్నారు.

## బార్‌లకు దరఖాస్తుల స్వీకరణ

బెల్లంపల్లి, ఏప్రిల్ 16 : మంచిర్యాల జిల్లాలో రెండు బార్‌ల మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ తెలిపారు. మంచిర్యాల, బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఒక్కటి చొప్పున బార్‌లకు ఈ నెల 26 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తు రుసుము రూ.లక్ష చెల్లించాలని వెల్లడించారు. 29న కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ లాటరీ ద్వారా లైసెన్స్‌దారులను ఎంపిక చేస్తారని చెప్పారు.

## ఎంసీహెచ్‌లో రోగులకు మెరుగైన వైద్యసేవలు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 16: మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో గర్భిణులకు బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలందించాలని మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ అన్నారు. బుధవారం ఎంసీహెచ్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్ కేటాయించిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తి వివరాలను నమోదు చేసుకొని వైద్యులకు చేరవేయాలన్నారు. రోగులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. ఈ ఆకస్మిక సందర్శనలో భాగంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రసవాలు సాధారణ ప్రసవాలు సిజేరియన్లపై నర్సింగ్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన డాక్టర్ ప్రియదర్శిని, నర్సింగ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

భీమారం, ఏప్రిల్ 16 : నకిలీ పత్తి విత్తనాలు రైతులు తీసుకోవద్దని భీమారం ఎస్ఐ కే. శ్వేత, మండల వ్యవసాయ శాఖ అధికారి అత్తే సుధాకర్ సూచించారు. భీమారం మండలంలోని మద్దికల్ గ్రామంలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ తీశారు. హెచ్‌టీ కాటన్ సీడ్ సాగు చేయవద్దని, విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్రవంతి, ఏఈవో అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 16: మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ సంబంధించి 253 మందికి, సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించి 345 మంది లబ్ధిదారులకు చెక్కులను బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కేసులను త్వరగా పరిష్కరించాలి : డీసీపీ

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 16: పెండింగ్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. బుధవారం మంచిర్యాల జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో డీసీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల రికార్డులు, పెండింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తదితర నేరాల నివారణపై డీసీపీ సూచనలు చేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలు ప్రకాశ్, వెంకటేశ్వర్, రవికుమార్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

మందమర్రి, ఏప్రిల్ 16: మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం బుధవారం మందమర్రి మార్కెట్‌లో గల ఆర్టీసీ బస్‌స్టేషన్ ఆవరణలో డీఆర్డీవో కిషన్, తహసీల్దార్ సతీశ్‌కుమార్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ గణపతి, సర్వేయర్ కృష్ణ, ఈజీఎస్ ఏపీవో రజియా సుల్తానా, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

బెల్లంపల్లి, ఏప్రిల్ 16: నేరాల నియంత్రణకు సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తెలిపారు. బుధవారం రాత్రి టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో కాల్‌టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద దుకాణదారులు, వాహనచోదకులకు సీసీ కెమెరాల వినియోగం, రోడ్డు భద్రత నియమాలపై ఎస్ఐ మహేందర్‌తో కలిసి అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని సూచించారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# క్రీడలతో మానసికోల్లాసం

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే
- బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ కోర్టులు ప్రారంభం



స్పోర్ట్స్ కోర్టులను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 16: నిత్యం ఒత్తిడితో కూడుకున్న పోలీసు ఉద్యోగంలో ఒత్తిడిని నియంత్రించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆధునికరించిన బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ కోర్టులను జిల్లా ఎస్పీ డీవీ. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, అదనపు ఎస్పీ. (అడ్మిన్) ప్రభాకర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధారుఢ్యం, మానసికోల్లాసం కలుగగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్, సింగరేణి జీఎం విజయ్ భాస్కర్ రెడ్డి, ఆర్ఐలు పెద్దన్న, అంజన్న, సీఐలు రవీందర్, శ్రీధర్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**అర్హులందరికీ సంక్షేమ ఫలాలు**

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 16: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, ఎం. డేవిడ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి విధానం చట్టంపై ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలోని 314 పౌరసరఫరాల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పైలట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీల సమన్వయంతో మండలంలోని గెజిటెడ్ స్థాయి అధికారులతో మరొకసారి ప్రతి ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించి అర్హులైన వారి జాబితాను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లకు మరమ్మతులు చేపడుతున్నామని, బావుల తవ్వకం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులతో ప్రతిరోజూ అదనపు కలెక్టర్ సమీక్షిస్తారని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై నిఘా పెట్టి, పీడీ యాక్టు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విలేకరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో రైతులకు మేలు

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



దండేపల్లిలో మాట్లాడుతున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి, ఏప్రిల్ 16: భూభారతి నూతన ఆర్‌వో ఆర్. చట్టం రైతులకు ఎంతో ప్రయోజనకరమని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో భూభారతి నూతన ఆర్‌వోఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈడీ దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, తహసీల్దార్ సంధ్యారాణిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి ద్వారా హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించామని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారీ చేస్తామని, పెండింగ్ సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరిస్తామని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేస్తామని, సంబంధిత వివరాలను వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జన్నారం మండలంలో..**

జన్నారం, ఏప్రిల్ 16 : మండల కేంద్రంలోని పొనకల్ రైతువేదికలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై మాట్లాడారు. కొత్త చట్టం ద్వారా భూ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌కు అధికారం ఉన్నదని తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఏవో కల్పన,ఆర్‌డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రాజ మనోహరరెడ్డి, ఏవో సంగీత, సీవో రాజన్న, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ అల్లు రవి, ఎం రాజశేఖర్, కాశెట్టి లక్ష్మణ్, విస్తీర్ణ అధికారులు అక్రమూల్లా, త్రిసంధ్య, రైతులు పాల్గొన్నారు.

**నేడు భూభారతి చట్టంపై అవగాహన**

హాజీపూర్, ఏప్రిల్ 16 : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుకాల ఉన్న శ్రీనివాస గార్డెన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పీఎస్సార్, కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, ఆర్డీవో జీ శ్రీనివాస్ రావు హాజరుకానున్నట్లు తెలిపారు.

## గుణాత్మక విద్యను అందించాలి

హాజీపూర్, ఏప్రిల్ 16 : కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండలంలోని గుడిపేటలోని కేంద్రీయ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి విద్యాలయ పరిసరాలు, గదులను పరిశీలించారు. ఈ కేంద్రీయ విద్యాలయంలోని విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికకావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు కార్యాచరణ ప్రకారంగా అర్థమయ్యే రీతిలో బోధన అందించి, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి సన్మానం

మందమర్రి, ఏప్రిల్ 16: ఇటీవల గోవాలో జరిగిన నేషనల్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని బహుమతిని సాధించి థాయిలాండ్‌లో జరగనున్న ఇంటర్ నేషనల్ టోర్నమెంట్‌కు ఎంపికైన మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి మాజీ కార్మికుడు పల్లెం రాజలింగును బ్యాట్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, భారత్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ సన్మానం చేసి అభినందించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలీలోని కొటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజలింగుతో పాటు గోవాలో బహుమతులు సాధించిన పలువురు క్రీడాకారులను గోపీచంద్‌తో పాటు బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి బాబు, హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వంశీధర్ అభినందించడంతో పాటు శాలువాతో సన్మానించారు. రాజలింగు గోవాలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 75 ప్లస్ క్యాటగిరీ సింగిల్స్‌లో సిల్వర్, మెన్స్ డబుల్స్‌లో బ్రాంజ్ మెడళ్లను సాధించారు.

## భూమి తీసుకున్నరు..ఇంటి నుంచి వెళ్లగొట్టిండ్రు..

- కొడుకులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు



గోడును వెల్లబోసుకుంటున్న వృద్ధురాలు

జన్నారం, ఏప్రిల్ 16 : 'ఇద్దరు కొడుకులకు భూమి పంచి ఇచ్చిన..కానీ మాకు తిండి పెట్టకుండా ఇంటి నుంచి వెళ్లగొట్టిండ్రు..సారూ..మమ్మల్ని ఆదుకోండి ' అంటూ మంచిర్యాల జిల్లా కలెక్టర్‌ను జన్నారం మండలంలోని పొనకల్, అక్కపెల్లిగూడకు చెందిన వృద్ధులైన మేడిశెట్టి అమృతా లక్ష్మీరాజం దంపతులు వేడుకున్నారు. వీరి కుమారులైన సత్తన్న, రవికి ఎకరం భూమిని పంచి ఇచ్చారు. ఇద్దరు కుమారులు తమకు తిండి పెట్టడం లేదని అడిగితే ఇంటి నుంచి వెళ్లగొట్టారని తెలిపారు. వీరి గోడును విని కలెక్టర్ స్పందించారు. వీరి కుమారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని అక్కడున్న ఆర్డీవో శ్రీనివాస్‌ను కలెక్టర్ ఆదేశించారు.

## చిరంజీవులు మృతికి సంతాపం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 16 : శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లో ఏజీఎం(ఈఅండ్‌ఎం)గా పనిచేస్తూ గుండెపోటుతో ఆకాల మరణం చెందిన కే చిరంజీవులు మృతి సంస్థకు, కుటుంబానికి తీరని లోటని జీఎం ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం జీఎం ఆఫీస్‌లో అధికారుల సంఘం ఆధ్వర్యంలో చిరంజీ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్వోటూజీఎం సత్యనారాయణ, అధికారులున్నారు.

## రేషన్ షాప్‌పై సివిల్ సప్లై అధికారుల దాడి



తనిఖీ చేస్తున్న అధికారులు

లక్షెట్టిపేట, ఏప్రిల్ 16 : రేషన్ బియ్యం అక్రమ నిల్వల సమాచారంతో సివిల్ సప్లై అధికారులు దాడులు చేశారు. బుధవారం లక్షెట్టిపేలోని కోర్టు ఏరియాలో 12వ నం. చౌక ధరల దుకాణంలో సివిల్ సప్లై అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ భూమేశ్ పంచనామా నిర్వహించగా దొడ్డు బియ్యం 60.31 క్వింటాళ్లకు బదులుగా 21 క్వింటాళ్ల 50 కిలోలు ఉన్నాయన్నారు. 38.20 క్వింటాళ్లు తక్కువగా ఉన్నాయని తెలిపారు. సన్న బియ్యం 30 క్వింటాళ్లకు గాను 13. 90 క్వింటాళ్ల తక్కువగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. షాపు నిర్వాహకురాలు అనసూయపై 6ఏ, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సివిల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గతంలోనూ ఈ దుకాణం నిర్వాహకులపై 6 ఏ కేసు నమోదు అయినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంతోనే ఇష్టారాజ్యం గా నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపించారు.

## తాగు నీటి సమస్య పరిష్కరించాలి



రోడ్డుపై ధర్నా చేస్తున్న మాదారంటౌన్‌షిప్ కాలనీవాసులు

రెబ్బెన, ఏప్రిల్ 16 : మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం (బెల్లంపల్లి ఏరియా) మాదారంటౌన్‌షిప్ కార్మికకాలనీలో నెలకొన్న తాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంగెం ప్రకాశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మాదారంటౌన్‌షిప్ ఏరియాలోని నాలుగు స్తంభాల వద్ద కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న సింగరేణి అధికారులు రాజమల్లు, రెడ్డిమల్ల తిరుపతి, మదీనాబాషా అక్కడికి చేరుకొని రెండు రోజుల్లో తాగు నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అప్పటి వరకు ట్యాంకర్లతో ఇంటింటికీ నీరు సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ధర్నా కు గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామారావు, చంద్రకుమార్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## పూలు ఇచ్చి..గుడుంబా వద్దని ప్రచారం చేసి..

వేమనపల్లి, ఏప్రిల్ 16 : గుడుంబా తయారీ, విక్రయాన్ని అరికట్టేందుకు సహకరించాలని కోరుతూ విక్రేతలకు పుష్పాలు అందించి నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని మంగెనపల్లిలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గుడుంబాతో కలిగే అనర్థాలను వివరించారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా గుడుంబా తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు పాల్గొన్నారు.



గుడుంబా విక్రయించవద్దని పుష్పగుచ్ఛం ఇచ్చి కోరుతున్న ఎస్ఐ శ్యామ్ పటేల్

## కల్యాణలక్ష్మి చెక్కుల కోసం లంచం ఇవ్వొద్దు

- సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు

దహెగాం, ఏప్రిల్16 : కల్యాణ లక్ష్మి చెక్కుల కోసం ఎవరికీ లంచాలు ఇవ్వొద్దని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 80 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా డబ్బులు అడుగుతే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొంద్ర తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, తహసీల్దార్ దామెర కవిత, ఎంపీ రాథోడ్ ధనురాజ్, ఆర్ఐ నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

**పెంచికలపేట్, ఏప్రిల్ 16 :** మండలంలోని రైతు వేదికలో 35 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు పంపిణీ చేశారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఆల్బర్ట్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండలపై జాగ్రత్తలు తీసుకోవాలి



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, పోలీసులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 16: ఎండలపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద 'పోలీసులు మీ కోసం' కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ పట్టణ పోలీసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అన్ని మండల కేంద్రంలో చలి వేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్, పట్టణ సీఐ రవీందర్, వాంకిడి సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు అంజన్న, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

**సీఈఐఆర్ పోర్టల్ వరం లాంటిది**

సెల్ ఫోన్ పోగుటుకున్న బాధితులకు సీఈఐఆర్ పోర్టల్ వరం లాంటిదని ఎస్పీ డీవీ శ్రీనివాస రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో గత మూడు నెలల్లో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 50 మంది బాధితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆచూకీ కనుగొని ఫోన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ రాణా ప్రతాప్, ఐటీ కోర్ సీఐ శ్రీధర్, ఎస్ఐలు సౌమ్య, తేజస్విని, తదితరులు ఉన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

కెరమెరి, ఏప్రిల్ 16: యువత క్రీడారంగంలో రాణిస్తూ ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండీ. మునీర్ అహ్మద్, మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం అన్నారు. బుధవారం మండలంలోని ఝరి గ్రామంలో యువకులు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్రం లక్ష్మణ్‌రావ్, కుమ్రం నాణేశ్వర్, సయ్యద్ రిజ్వాన్, షేక్ మొయినొద్దీన్, నిర్వహకులు హరున్ రసీద్, షేక్ రఫీక్, సయ్యద్ దస్తాగిర్, సయ్యద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి పై అవగాహన

వాంకిడి, ఏప్రిల్ 16: నేడు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వాంకిడి తహసీల్దార్ రియాజ్ అలీ తెలిపారు. కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్, ఆర్డీవో, అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## బాలల హక్కులను రక్షించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 16: బాలల హక్కులను రక్షించాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గుండి గ్రామంలో ప్రత్యేకాధికారి శాంతిలాల్ అధ్యక్షతన బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు చేసిన బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీశ్, మాజీ సర్పంచ్ దత్తు, మాజీ ఎంపీటీసీ రవీందర్, శేషాద్రి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం మూర్తి, సంగీత, విజయ లక్ష్మి, పెంటు బాయి, పద్మ తదితరులు ఉన్నారు.

## క్యాటరింగ్ టెండర్ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 16: జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ దవాఖానలో క్యాటరింగ్ సెంటర్ ఏర్పాటుకు టెండర్ల ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు టీకానంద్, గొడిసెల కార్తీక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తదితరులున్నారు.

## టీవీ కొనుగోలుకు విరాళం



నగదు అందిస్తున్న మాజీ సర్పంచ్ వడై మాధవి

రెబ్బెన, ఏప్రిల్ 16: నవేగాం ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతుల నిర్వాహణ కోసం ఆండ్రాయిడ్ టీవీ కొనేందుకు మాజీ సర్పంచ్ వడై మాధవి రూ.5116 అందించినట్లు పాఠశాల హెచ్‌ఎం బత్తుల సదానం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, మోతీరావు, సతీశ్ తదితరులున్నారు.

## ఇన్‌చార్జి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 16 : మండలంలోని రవీంద్రనగర్ – 1 మార్కెట్‌లో హోల్ సెల్ కిరాణా దుకాణాలను జిల్లా ఇన్‌చార్జి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వాసురామ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాలం చెల్లిన, కల్తీ ఆహార పదార్థాలు, శీతల పానీయాలు విక్రయించవద్దని సూచించారు. లైసెన్స్ లేని దుకాణాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## పేపర్ మిల్లులో ఎన్నికలు నిర్వహించాలి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 16: కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సంఘం నాయకుడు అర్షద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ కార్మిక శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హరికృష్ణకు సంఘం ప్రతినిధులతో కలిసి బుధవారం ఆన్యువల్ రిటర్న్స్ పత్రాలు అందించారు. ఎన్నికలు నిర్వహించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్మికుల సమస్యలతో పాటు మిల్లులో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీశ్ కుమార్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం, జాయింట్ సెక్రటరీ రాంకి, ట్రెజరర్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు